SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా


జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 173 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 03-10-2026

కరువు వేళ ఈవెంట్లు కాదు..

రైతులను ఆదుకోండి



- రాయలసీమ తీవ్ర కరువుతో అల్లాడుతుంటే చంద్రబాబు ఈవెంట్లతో కాలం గడుపుతున్నారని.. 'రైజింగ్ రాయలసీమ' ఈవెంట్లు ఎవరి కోసం అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు.
- రైతుకు కావాల్సింది ఈవెంట్లు, పబ్లిసిటీ కాదు.. కష్టకాలంలో ప్రభుత్వ భరోసా. రైతులకు తక్షణమే రుణాల రీ షెడ్యూల్, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం అందించాలి" అని డిమాండ్ చేశారు.

రాయలసీమ తీవ్ర కరువుతో అల్లాడుతుంటే చంద్రబాబు ఈవెంట్లతో కాలం గడుపుతున్నారని. మిగతా 2లో

- గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మార్గంలో నడుద్దాం: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు
- మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వ్యాఖ్య
- కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
- అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు.
- సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు.
- రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాగునీరు అందిస్తే మిగతా 2లో

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా

తయారు చేస్తాం

కరవుసీమ ఇకపై కనకసీమగా మారుతుంది: చంద్రబాబు



సుదీర్ఘకాలంగా అనధికార విధుల

గైర్హాజరీ వైద్యులపై ప్రభుత్వ కొరడా



- 70 మంది వైద్యులకు ఉద్వాసన
- వివిధ దశల్లో మరో 193 మందిపై చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌కు నివేదిక అందజేసిన డీఎస్‌హెచ్, డీఎంఈ అధికారులు
- గత మే నెలలోనే డిఎంఈ పరిధిలోని 51 మంది వైద్యుల తొలగింపు
- ఉపేక్షించొద్దని అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు

సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరీలో ఉన్న 70 మంది వైద్యులను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్‌హెచ్) తొలగించింది. ఏడాదికిపైగా అనధికారికంగా విధులకు గైర్హాజరీలో మిగతా 2లో

సీఎం చంద్రబాబు గారూ.. 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి


- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌తో రైతులను సీఈఓలుగా మారుస్తామన్న అనంత్
- ఏపీలో రూ.1 లక్ష కోట్లతో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న రిలయన్స్
- ఏఐ, డ్రోన్ల టెక్నాలజీతో రైతులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడి
- అనంత్ ప్రసంగానికి మంత్రముగ్ధులైన నేతలు



రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని, రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వాలన్న తన సంకల్పాన్ని బలంగా చాటిచెప్పారు. "నన్ను మీ ఆంధ్ర బిడ్డగా భావించండి. మిగతా 2లో

భారత్ బద్నాం కాకుండా మీరే కాపాడారు! లేకుంటేనా..

- ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకుని వందలాది మంది ప్రాణాలను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిట్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.
- ఘటన మరోలా ముగిసి ఉంటే.. భారత్‌పై ఎలాంటి ముద్ర పడేదో ఊహించలేమంటూ ఆయన పేర్కొన్నారు.



ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకుని వందలాది మంది ప్రాణాలను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిట్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మిగతా 2లో

రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ

శక్తిగా ఎదుగుతోంది



- బీజేపీలో చేరిన సీరియల్ నటులు.. ఆహ్వానించిన రాంచందర్ రావు
- బీజేపీలో చేరిన స్వర్ణలత తదితర నటులు
- సామాన్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవడం లేదని రాంచందర్ రావు విమర్శ
- బీజేపీ గూటికి సీరియల్ ఆర్టిస్టులు.. ఆహ్వానించిన టీబీజేపీ చీఫ్

నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలత సహా పలువురు సీరియల్ ఆర్టిస్టులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మిగతా 2లో

- డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం ప్రారంభం
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన
- తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.
- శుక్రవారం ముఖ్యమంత్రిని హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు.
- నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని స్పష్టం చేశారు.
- సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది.

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్

కిచెన్ల ప్రారంభమవ్వాలి

పాఠశాలల్లో అల్పాహార పథకం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రిని హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల మిగతా 2లో

రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే

హబ్ ప్రధాన లక్ష్యం



- సీమ స్వరూపాన్ని మార్చే గ్లోబల్ హార్టికల్చర్ హబ్.. రాయలసీమ రైతు సత్తా ప్రపంచానికి చూపిస్తాం
- మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- హైదరాబాద్ ఐఎస్‌బీ తరహాలో సీమలో వ్యవసాయ విప్లవం సృష్టిస్తామని ధీమా
- యువగళం పాదయాత్రలో రైతుల కష్టాలు చూశాకే 'మిషన్ రాయలసీమ' ఆలోచన
- చంద్రబాబు ముందుచూపుతోనే సీమకు జలకళ
- ఆయనే అసలైన 'వాటర్ మ్యాన్' అన్న మంత్రి లోకేశ్


ఒకప్పుడు హైదరాబాద్‌లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ఎలాంటి అద్భుతాన్ని సృష్టించిందో, ఇప్పుడు అలాంటిదే రాయలసీమలో ఆవిష్కృతం కాబోతోందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మదనపల్లెలో ఏర్పాటు చేయబోతున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (జీహెచ్‌హెచ్), మిగతా 2లో

రాయలసీమ ప్రపంచ స్థాయి

ఉద్యాన హబ్‌గా మారబోతోంది

రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి: పవన్ కల్యాణ్

- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ
- మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్
- రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది



రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మిగతా 2లో

కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం



ఖైరతాబాద్‌లో వందశాతం మేమే గెలుస్తాం..

బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

హైదరాబాద్ : బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మిగతా 2లో

స్థానిక ఎన్నికలను సాఫీగా జరిపించే ఉద్దేశం చంద్రబాబుకు లేదు

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి వైఎస్ జగన్ నివాళులు

- బాబు కుట్రలను దీటుగా ఎదుర్కొందాం
- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు
- స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ రీజినల్ కో--ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో సుదీర్ఘ కసరత్తు
- జిల్లాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులపై నేతలతో సమగ్ర సమీక్ష



మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఇద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి మిగతా 2లో

సీఎం చంద్రబాబు గారూ.. 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి

రాష్ట్రానికి నేనేం చేయాలో, ఏ సేవ అందించాలో మీరే మార్గనిర్దేశం చేయండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన వినమ్రంగా కోరారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) శంకుస్థాపన కార్యక్రమంలో అనంత్ అంబానీ చేసిన ప్రసంగం సభికులను, వేదికపై ఉన్న ప్రముఖులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రసంగం ముగిసిన వెంటనే సీఎం చంద్రబాబు అనంత్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కూడా ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు.ఈ సందర్భంగా అనంత్ అంబానీ మాట్లాడుతూ.. రాయలసీమలో ఏర్పాటవుతున్న హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కూడా ఉన్నత ప్రమాణాలతో ఎదుగుతుంది. ఈ సంస్థ ద్వారా అన్నదాతలను వారి కమతాలకే సీఈఓలుగా మారుస్తాం. ఆంధ్రభూమి స్వర్ణభూమిగా మారడం ఖాయం" అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న 'వికసిత్ భారత్' స్వప్నాన్ని తనలాంటి యువత సాకారం చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

భారత్ బద్నాం కాకుండా మీరే కాపాడారు! లేకుంటేనా..

ఘటన మరోలా ముగిసి ఉంటే.. భారత్‌పై ఎలాంటి ముద్ర పడేదో ఊహించలేమంటూ ఆయన పేర్కొన్నారు. "మీరు అందరినీ కాపాడారు. చాలా గొప్ప పని చేశారు" అంటూ కెప్టెన్ మచ్చార్‌ను ప్రధాని మోదీ అభినందించారు. యూఏఈలో చికిత్స పొందుతున్న మచ్చార్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ.. "ఇలా జరగకపోయి ఉంటే.. భారత్ ఏం ఎదుర్కోవాల్సి వచ్చేదో, భారత పైలట్లు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చేదో, వారిని ప్రజలు ఎలా చూసేవారో ఎవరికి తెలుసు. మీరు అందరినీ కాపాడారు. మీరు చాలా గొప్ప పని చేశారు. భారత్, భారత పైలట్ల ప్రతిష్ఠను కాపాడారు" అని మోదీ వ్యాఖ్యానించినట్లు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ఇచ్చాయి. తీవ్రంగా గాయపడినప్పటికీ మచ్చార్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తిని ప్రధాని ప్రశంసించారు. "దేశం మొత్తం మీ కోసం ప్రార్థిస్తోంది. మీ ఆరోగ్యం కోసం మహా మృత్యుంజయ జపం కూడా చేస్తున్నారు. మీ ధైర్యం, సమయస్ఫూర్తి, ప్రశాంతత ఎంతోమంది ప్రాణాలను కాపాడాయి. భారతీయులు ఇతరుల ప్రాణాలు తీసేవారు కాదు.. ఇతరులను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టేవారు అని దేశం గర్వంగా చెప్పుకోగలదు" అని మోదీ పేర్కొన్నారు. ఇదే సమయంలో.. సోషల్ మీడియాలో ఈ ఘటనపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఒమన్‌కు చెందిన కో-పైలట్ కెప్టెన్ మచ్చార్‌పై కత్తితో దాడి చేశాడు. ఆ తర్వాత విమానాన్ని కూల్చేయాలని అతను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది

అక్రమ సంపాదనల విషయంలో ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంపాదించుకోవడం కాదు.. అసలు ప్రజలేం సంపాదించుకున్నారో ఎప్పుడైనా చెప్పారా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టా బయట పెడతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా.. ఒక్కరినైనా జైలుకు పంపలేదు. అవినీతికి పాల్పడడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం కట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది. తమ సమస్యను పరిష్కరించాలని గాంధీ భవన్ వద్ద ధర్నా చేస్తున్న టీచర్లను అరెస్ట్ చేసింది. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులను పట్టించుకోవాలి. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరిస్తోంది' అని అన్నారు.తెలంగాణలో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు కాషాయ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే హబ్ ప్రధాన లక్ష్యం

ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) ఈ ప్రాంత వ్యవసాయ రంగ రూపురేఖలను సమూలంగా మార్చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లెలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక సంస్థల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "విత్తనం నుంచి ప్రపంచ స్థాయి ఉత్పత్తుల వరకు అన్ని దశల్లోనూ ఇక్కడ పరిశోధనలు జరుగుతాయి. ఉత్పాదకత, కోల్డ్ స్టోరేజ్, ప్యాకేజింగ్, యాంత్రీకరణ, జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై దృష్టి సారిస్తాం. మన రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే ఈ హబ్ ప్రధాన లక్ష్యం. కేవలం ఇతర రాష్ట్రాలకు కాదు, ఇతర దేశాల మార్కెట్లకు అవసరమైన మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ వంటి మేలైన వంగడాలను పండించి, రాయలసీమ రైతు సత్తాను ప్రపంచానికి చాటి చెబుతాం" అని స్పష్టం చేశారు.యువగళం పాదయాత్రలో తాను 124 రోజుల పాటు రాయలసీమలో పర్యటించినప్పుడు రైతుల కష్టాలను కళ్లారా చూశానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "నా పై సోడా బాటిళ్లు, రాళ్లతో దాడులు చేసినా వెనక్కి తగ్గకుండా 1,587 కిలోమీటర్లు నడిచాను. ప్రతి రోజూ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే 2023 జూన్ 7న కడపలో 'మిషన్ రాయలసీమ' ప్రకటించాను. అందులో ప్రధానమైనదే ఈ హార్టికల్చర్ హబ్. ఆనాటి కల ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు సహకారంతో ఈరోజు నిజమవుతోంది" అని వివరించారు.రైతు కుటుంబంలో పుట్టిన చంద్రబాబుకు రైతుల కష్టాలు బాగా తెలుసని లోకేశ్ అన్నారు. "ఈ మధ్య ఒక ఆంగ్ల పత్రిక చంద్రబాబును 'వాటర్ మ్యాన్' అని అభివర్ణించింది. అది చూసి గొడ్డలి పార్టీ నేతలు ఏడుస్తున్నారు. సీమ రైతులకు వరంలాంటి డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని ఎత్తేసింది ఎవరు? పట్టిసీమతో ప్రయోజనం లేదన్నది ఎవరు? పోలవరం అర్థం కాలేదన్నది ఎవరు? అని నేను వారిని ప్రశ్నిస్తున్నాను. 1997లోనే ఇజ్రాయెల్ టెక్నాలజీతో సీమకు బిందు సేద్యాన్ని పరిచయం చేసి, కరవు నేలను సస్యశ్యామలం చేసిన ఘనత చంద్రబాబుది. తెలుగు గంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులను దేవాలయాల్లా భావించి పూర్తి చేసే సంకల్పం ఆయనది. అందుకే ఆయన్ను అందరూ వాటర్ మ్యాన్ అంటున్నారు" అని లోకేశ్ పేర్కొన్నారు.

కరువు వేళ ఈవెంట్లు కాదు.. రైతులను ఆదుకోండి

'రైజింగ్ రాయలసీమ' ఈవెంట్లు ఎవరి కోసం? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రైతుకు కావాల్సింది ఈవెంట్లు, పబ్లిసిటీ కాదు.. కష్టకాలంలో ప్రభుత్వ భరోసా. రైతులకు తక్షణమే రుణాల రీ షెడ్యూల్, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం అందించాలి" అని డిమాండ్ చేశారు."కేవలం 388 మండలాలకే కరువు పరిమితం చేయడం అన్యాయం. వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హమైన అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. జూన్ నుంచే వర్షాభావ పరిస్థితులు ఉన్నా సెప్టెంబరు చివరి వరకు కరువు ప్రణాళిక ఎందుకు సిద్ధం చేయలేదు?. వేల ఎకరాల్లో చీనీ సహా పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. రైతులు లక్షలు ఖర్చుపెట్టి కొత్త బోర్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. టమోటా, అరటి, బత్తాయి, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధరలు లేవు. ఈ రెండేళ్లలో ఉద్యాన రంగానికి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి" అంటూ కన్నబాబు నిలదీశారు.'వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంటే ఇప్పుడు 'హబ్‌లు ఏర్పాటు చేస్తాం' అంటూ కొత్త ప్రకటనలు చేయడం వల్ల రైతుకు తక్షణ ప్రయోజనం ఏమిటి?. గతంలో అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని ప్రచారం చేశారు. ప్రకటించిన వాటిలో ఎన్ని ప్రాజెక్టులు వాస్తవంగా గ్రౌండ్ అయ్యాయో ప్రభుత్వం చెప్పాలి. చంద్రబాబును 'వాటర్ మ్యాన్' అని పొగిడే వారు ఒక్కసారి రాయలసీమలో ఎండిపోయిన పొలాలు, రైతుల కష్టాలను చూడాలి. విశాఖకు తన ప్రార్థనల వల్లే వర్షం వచ్చిందని చంద్రబాబు చెప్పుకున్నారు. అదే నిజమైతే నాలుగు నెలల ముందే ప్రార్థించి కరువును ఎందుకు నివారించలేకపోయారు?" అంటూ కన్నబాబు ప్రశ్నించారు."ఇప్పుడు 'రోడ్డు డాక్టర్లు' అంటున్నారు.. ముందు 'కరువు డాక్టర్లను' తీసుకొచ్చి రైతులను దుర్భిక్షం నుంచి బయటపడేయండి. ఈవెంట్లతో కరువు పోదు.. పబ్లిసిటీతో రైతు కష్టాలు తీరవు. 'రైజింగ్ రాయలసీమ' అని పేరు పెట్టడం కాదు.. కరువుతో కుంగిపోతున్న రాయలసీమ రైతును కాపాడండి" అని కన్నబాబు హితవు పలికారు.

సుదీర్ఘకాలంగా అనధికార విధుల గైర్హాజరీ వైద్యులపై ప్రభుత్వ కొరడా

ఉన్న వీరికి ప్రభుత్వ సివిల్ సర్వీసు నిబంధనల ప్రకారం సంజాయిషీ నోటీసులు జారీ చేసి, ఇతర నిబంధనలను అనుసరించి చివరి చర్యగా విధుల నుంచి తప్పించాలని శాఖాపరంగా నిర్ణయించినట్లు అధికారులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు. రూల్ నంబర్ 20 ఆఫ్ ఏపీసీఎస్ (సీసీఏ) రూల్స్-1991 అనుసరించి వీరిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ హోదాలో ఉన్న వీరిలో గైనిక్, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ వైద్యులు ఉన్నారని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు తెలిపారు.ఎస్‌హెచ్ పరిధిలోనే మరో 154 మంది వైద్యులు అనధికారికంగా విధులకు గైర్హాజరీలో ఉన్నారు. వీరి విషయంలోనూ నిబంధనలను అనుసరించి సంజాయిషీ నోటీసులను జారీ చేశారు. తదుపరి చర్యలు వివిధ దశల్లో ఉన్నాయి. నోటీసుల అనంతరం విధుల్లో చేరేందుకు ముందుకొస్తే ఇంక్రిమెంట్లలో కోత వంటి క్రమశిక్షణా చర్యలను అనుసరించి అవకాశాలను కల్పిస్తున్నారు. ఇలా డీఎస్‌హెచ్ పరిధిలో అంతకుముందు 78 మంది వైద్యులు విధుల్లో చేరారు.డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలో పనిచేస్తూ విధులకు హాజరుకాని 39 మంది వైద్యులకు ప్రభుత్వం తుది అవకాశం కల్పించింది. ఎలాంటి అనుమతి లేకుండా ఏడాదికి పైగా, రెండేళ్లలోపు కాలంగా విధులకు గైర్హాజరవుతున్న వీరికి ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించలేదు. విధుల్లోనూ చేరలేదు. సర్వీస్ నిబంధనలను అనుసరించి వీరికి తుదిగా అవకాశం కల్పిస్తామని, స్పందన లేకుంటే విధుల నుంచి తప్పిస్తామని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. గైర్హాజరైన 39 మంది వైద్యుల్లో ఐదుగురు ప్రొఫెసర్లు, నలుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 30 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. సంబంధిత అధికారులు మంజూరు చేసిన సెలవులు లేకుండానే వీరు విధులకు దూరంగా ఉన్నారు.

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలి

ఏర్పాటు కోసం ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం రూ. 5.17 కోట్ల చెక్కును సీఎం చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు అందజేశారు.అలాగే, వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని సూచించారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని తెలిపారు.బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం అన్నారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామని చెప్పారు. జీవితకాలం కొనసాగే కార్యక్రమం ఇదని.. కాబట్టి అత్యంత జాగ్రత్త వహించాలని వెల్లడించారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తి అయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని ఆదేశించారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి.జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరఫున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకు?న్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగులు, పెన్షనర్ల రెండు డీఏలకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది.గట్టు ప్రాజెక్టు నిర్మాణానికి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఇందిరా సాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. బాచారం హైలెవల్ కెనాల్ నిరమాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2జీ బార్లలో అడిషనల్ ప్రివిలేజ్ ఫీజు పెంచాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న నిబంధనలను సడలించాలని నిర్ణయించింది. వైన్ తయారీ కంపెనీల నుంచి వెయ్యి రూపాయల ఫీజు వసూలు చేసేందుకు సన్నాహాలు చేసుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఫారెన్ లిక్కర్ బేస్ ప్రైస్ కమిటీ 2023 రిపోర్టు అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తాం

సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు. రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2026 అక్టోబర్ 2వ తేదీ ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అదనంగా ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను విస్తరిస్తామని, ఈ హబ్ ద్వారా పంటల ఉత్పత్తి, ధరల స్థిరీకరణ సాధ్యమవుతుందని వివరించారు.ఎన్టీ రామారావు ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని, హంద్రీనీవా లేకపోతే మదనపల్లె ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యేదని గుర్తుచేశారు. మూడేళ్లలో రూ.35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ఫేజ్-2, వెలిగొండ ఫేజ్-2, మదకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని 'ఆంధ్రా బిడ్డ' అని అభివర్ణించిన చంద్రబాబు, తిరుమలకు ఉచితంగా ఎలక్ట్రిక్ బస్సులు అందించడంపై ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, దాన్ని కూడా పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.అన్నమయ్య జిల్లా: రాయలసీమను రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు ఈరోజు (శుక్రవారం) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, అనంత్ అంబానీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

అనంత్ అంబానీ తెలుగు బిడ్డ..

'ఇవాళ్టి నుంచి అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ' అని ప్రశంసించారు. అనంత్ అంబానీ ఏ ప్రాజెక్ట్ చేపట్టినా విజయవంతం చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ప్రజల ఉత్సాహం అదిరిపోయిందని అన్నారు. కరువుసీమలో గొప్ప కార్యక్రమం చేపట్టామని వివరించారు. కరువు సీమ.. సిరుల సీమ అవుతుందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చబోతున్నామని ఉద్ఘాటించారు. అన్నదాతకు ఉపయోగపడేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఏపీ అభివృద్ధికి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారు..

అక్టోబర్ 2, 2026 రాయలసీమ చరిత్రలో నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ అభివృద్ధికి కారణం మీరిచ్చిన విజయమేనని చెప్పారు. ఏపీ అభివృద్ధికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారని తెలిపారు. ఏది కావాలని కోరినా అన్నింటికీ ఆమె డబ్బులు ఇస్తున్నారని ప్రశంసించారు. విశాఖపట్నం ఉక్కుకు డబ్బులిచ్చి నిలబెట్టారని కొనియాడారు. సాగునీరు ఇస్తే రాయలసీమ ప్రజలు బంగారం పండించగలరని వెల్లడించారు. యాపిల్ నుంచి స్ట్రాబెర్రీ వరకు రాయలసీమ రైతులు పండించగలరని తెలిపారు. అప్పట్లో తనను జబ్బూ అని, హైటెక్ సీఎం అని అనేవాళ్లని ప్రస్తావించారు. ఇప్పుడు వాటర్‌మెన్ అంటుంటే సంతోషంగా ఉందని అన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయంలో పెనుమార్పులు తీసుకువస్తున్నామని వెల్లడించారు. ××వీలో మేనేజ్‌మెంట్ లీడర్లు... ××ు టెక్నాలజీ నిపుణులు తయారవుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారుజాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నేడు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా వారు పోస్టు పెట్టారు.జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా, ఆ మహనీయునికి నా వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. 'సత్యం, అహింస, పరిశుభ్రత, గ్రామ స్వయం పరిపాలన వంటి గాంధీ ఆదర్శాలు నేటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలు, ప్రజలను ఏకం చేసి నడిపించిన తీరు శాశ్వతంగా స్మరణీయం. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, స్వయం సమృద్ధిగల, పేదరిక రహిత సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం కృషి చేద్దాం. భారతదేశ నిర్మాణంలో భాగంగా, అభివృద్ధి చెందిన భారతదేశం, స్వర్ణాంధ్ర కోసం గాంధీజీ చూపిన మార్గంలో నడుద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరతకు ప్రతీక: సీఎం చంద్రబాబు

భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. 'స్వతంత్ర భారతదేశపు రెండో ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. ఆయన నిరాడంబరతకు ప్రతీక, దేశభక్తి, నిజాయితీకి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో మీరు చూడాలనుకుంటున్న మార్పు మీరే అవ్వండి. గాంధీ జయంతి సందర్భంగా, సత్యం, అహింస, నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన విశ్వాసంతో ఒక జాతికి స్ఫూర్తినిచ్చి, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్న మహాత్మా గాంధీజీకి నివాళులు అర్పిస్తున్నాను.

రాయలసీమ ప్రపంచ స్థాయి ఉద్యాన హబ్‌గా మారబోతోంది

ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైత

ఏఎస్ పేట లో జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం..

నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, అక్టోబర్ 02 , (సీమకిరణం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు శుక్రవారం ఏఎస్ పేట మండల కేంద్రం లో జర్నలిస్తుల కోర్కెల దినోత్సవం కార్యక్రమాన్ని జర్నలిస్టులు నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఈసీ మెంబర్ యం.డి.రహమత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించి కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అలాగే తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి తమ డిమాండ్లను తెలియపరిచారు. వినతి పత్రాన్ని అందుకున్న తహసిల్దార్ కలెక్టర్ దృష్టికి జర్నలిస్టుల డిమాండ్లను తీసుకెళ్తామన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ వెంటనే మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు మీడియా సంస్థల రక్షణ కోసం ప్రత్యేక కేంద్ర చట్టం అమలు చేయాలని, మీడియా ఉద్యోగుల కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం సక్రంగా అమలు చేయాలని, వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని పునఃప్రారంభించాలని, ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గతంలో జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ ప్రయాణ సదుపాయాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈ మేరకు ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పెంచల్ మోహన్, మల్లి బాబు, నాగిరెడ్డి వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు రమేష్, దావుద్, హరి, సురేష్ పాల్గొన్నారు.



ఆత్మకూరులో జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం..



నెల్లూరు, ఆత్మకూరు, అక్టోబర్ 02, (సీమకిరణం న్యూస్): ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వల్లూరు వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మస్తాన్ రెడ్డిల పిలుపుతో శుక్రవారం ఆత్మకూరులో జర్నలిస్తుల కోర్కెల దినోత్సవం కార్యక్రమాన్ని జర్నలిస్టులు నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కోర్కెలదినం నిర్వహించి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ వెంటనే మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు మీడియా సంస్థల రక్షణ కోసం ప్రత్యేక కేంద్ర చట్టం అమలు చేయాలని, మీడియా ఉద్యోగుల కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం సక్రంగా అమలు చేయాలని, వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని పునఃప్రారంభించాలని, ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గతంలో జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ ప్రయాణ సదుపాయాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈ మేరకు ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చాంద్ భాషా,కరీముల్లా,మూర్తి, ప్రభాకర్, షూకూర్, బ్రహ్మయ్య జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

డోన్ లో ఎస్ టి యు కార్యాలయంలో ఘనంగా మాత్మ గాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి



డోన్ టౌన్, అక్టోబర్ 02,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని స్థానిక ఎస్టీయూ ఎస్ టి యు కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఎస్టీయూ మండల అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన జరిగింది. నాయకులు మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ బాష మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గం నేటి తరానికి ఎంతో ఆదర్శమని, లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, నిరాడంబరత, "జై జవాన్ జై కిసాన్" నినాద స్ఫూర్తిని ఉపాధ్యాయులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ రమణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవి రాజహంస డాక్టర్ సురేష్ బాబు లు మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను, దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు విశ్వనాథ్, రామదాసు, దేవేంద్రప్ప, మౌలాలి, శ్రీనివాస కుమార్, చంద్రబాబు, శేఖర్, ముబారక్, శివప్రసాద్, సుంకన్న, జగన్, వెంకటేశ్వర్లు, శివరామయ్య, వెంకటేష్,రంగనాథ్ రామాంజనేయులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తదంతరం స్థానిక పాత బస్టాండ్ లోని మహాత్మా గాంధీ కి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



కొత్త వడ్డీ రేట్లను ప్రకటించిన కేంద్రం.. పొదుపు పథకాల్లో చేరినవారికి ఊరట..



కేంద్ర ప్రభుత్వం అక్టోబర్-డిసెంబర్ క్వార్టర్ కోసం చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. సుకన్య సమృద్ధి యోజనపై 8.20 శాతం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్స్‌పై 8.2 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌పై 7.7 శాతం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌పై 7.1 శాతం వడ్డీ కొనసాగుతాయి. వచ్చే మూడు నెలల పాటు ఈ రేట్లు అమలులో ఉంటాయి కేంద్ర ప్రభుత్వం చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లపై కీలక ప్రకటన చేసింది. కొత్త వడ్డీ రేట్లను తాజాగా ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక పొదుపు పథకాలను ప్రవేశపెట్టింది. వీటిల్లో కోట్లాది మంది తమ పెట్టుబడులు పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు కావడంతో తమ డబ్బులు భద్రంగా ఉంటాయనే కారణంతో ఎక్కువమంది వీటిల్లో ఇన్వెస్ట్ చేస్తూ ఉంటారు. అయితే సేవింగ్స్ పథకాలకు గురించి కేంద్రం ఎప్పటికప్పుడు కొత్త వడ్డీ రేట్లను ప్రకటిస్తూ ఉంటుంది. ప్రతీ మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లపై ప్రకటన చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా అక్టోబర్-డిసెంబర్ 2026 క్వార్టర్ కోసం కొత్త వడ్డీ రేట్లను ఖరారు చేసింది. వచ్చే మూడు నెలలకు సంబంధించి వడ్డీ రేట్లు యధావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం ప్రకటించింది. వివిధ పథకాలకు వర్తించే వడ్డీ రేట్లను కేంద్రం యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటన జారీ చేసింది. సుకన్య సమృద్ధి యోజనపై 8.20 శాతం వడ్డీ రేటు కొనసాగుతుంది. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్స్‌పై 8.2 శాతం వడ్డీ లభిస్తుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌పై 7.7 శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌పై 7.4 శాతం వడ్డీ రేట్లు వర్తిస్తాయి. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ప్రాఖీ) స్కీమ్‌పై 7.1 శాతం వడ్డీని కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. వీటితో పాటు పోస్టల్ మూడేళ్ల టైమ్ డిపాజిట్‌పై కూడా 7.1 శాతం వడ్డీ రేటు అమలులో ఉంటుంది. ఈ రేట్లు అక్టోబర్ 1,2026 నుండి డిసెంబర్ 31, 2026 వరకు మూడు నెలల పాటు వర్తిస్తాయి. చిన్న పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేవారికి ఇది స్థిరమైన రాబడిని అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం ఇవి వరుసగా పదో త్రైమాసికంగా చెప్పవచ్చు. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం 2026 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 2026 వరకు వివిధ పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు.. రెండో త్రైమాసికం 2026 జూలై 1 నుంచి 2026 సెప్టెంబర్ 30 వరకు ప్రకటించిన రేట్ల మాదిరిగానే ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో జారీ చేసింది. కిసాన్ వికాస్ పత్రపై వడ్డీ రేటు 7.5 శాతంగా ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఇక నెలవారీ ఆదాయ పథకంలోని పెట్టుబడిదారులకు 7.4 శాతం వడ్డీ లభిస్తుందని వెల్లడించింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈ కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. దీంతో పెట్టుబడిదారులు గమనించాలని కోరింది. ఇప్పటికీ చాలామంది ఈ పొదుపు పథకాల్లో చేరుతున్నారు. ఈ స్కీమ్స్ మార్కెట్లతో లింక్ అవ్వవు. దీంతో రిస్క్ లేని పెట్టుబడి కోరుకునేవారు, స్థిరమైన ఆదాయం కావాలనుకునేవారు వీటిల్లో పెట్టుబడుతు పెడుతుంటారు.

డోన్ లో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని సిపిఎం నిరసన





డోన్ టౌన్, అక్టోబర్ 02,(సీమ కిరణం న్యూస్): మోడీ,అమిత్ షా చేతిలో కీలుబొమ్మగా మారిన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి-ఓట్ల దొంగను కఠినంగా శిక్షించాలని డోన్ సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్.మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం డోన్ పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద గాంధీ విగ్రహం ముందు సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచిన ఓట్ల దొంగ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మోడీ,అమిత్ షా చేతిలో కీలుబొమ్మగా వారి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఆప్రతిష్టపాలు చేసిన జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కలిసి ఎన్నికల కమిటీ ఏర్పాటు చేయాలని ఈవీఎంలను రద్దుచేసి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని ఎస్ ఐ ఆర్ ప్రక్రియను రద్దుచేసి ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 13 కోట్లకు పైగా అర్హుల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మదన గోపాల్, షాబాన, సూర్య పద్మావతి, మాధవి, వరలక్ష్మి, బీబీ, డేవిడ్, నరసింహులు, కిశోర్ కుమార్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి కష్టాలు

అధికారుల నిర్లక్ష్యంతో వృథాగా పారుతున్న తాగునీరు

పైపులు పగిలి నీరు వృథా పట్టించుకోని అధికారులు





ప్యాపిలి అక్టోబర్ 02 (సీమ కిరణం న్యూస్): గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు పైపులు పగిలి విలువైన నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్యాపిలి మండలం బావిపల్లి సమీపంలోని పెద్దమ్మ గుడి వద్ద నీటి సరఫరా పైపులు పగిలిపోవడంతో నీరు పెద్ద ఎత్తున వృథాగా ప్రవహిస్తోంది. పైపులు దెబ్బతిని నీరు వృథాగా పోతున్నప్పటికీ వాటికి మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతుంటే, మరోవైపు పైపుల లీకేజీల కారణంగా నీరు వృథా కావడం ఆందోళన కలిగిస్తోంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పగిలిపోయిన పైపులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

గుండ్రేవుల కోసం ఉద్యమం తీవ్రతరం

కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. శ్రీహర్ష







కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 02, (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా ప్రజల జీవనాడి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష స్పష్టం చేశారు. శుక్రవారం కేపీఎస్ సభ్యులు నౌషాద్ ఆధ్వర్యంలో నరసింహారెడ్డి వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు సాధనే లక్ష్యంగా తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నామని, అందులో భాగంగానే ఇటీవల 3 లక్షల సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో కేపీఎస్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సంతకాలు సేకరిస్తున్నామని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ సంతకం చేసి గుండ్రేవుల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేపీఎస్ సభ్యులు నౌషాద్, గిడ్డయ్య, హరినాథ్, సి.హెచ్. శ్రీనివాసులు, నాగరాజు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎం వి ఐ కార్యాలయంలో గాంధీ జయంతి.....



నెల్లూరు,ఆత్మకూరు అక్టోబర్ 2 (సీమ కిరణం న్యూస్): ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం.వి.ఐ) కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంవిఐ ఎం.రాములు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---సత్యం, అహింసలతో దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన ఆదర్శాలు సమాజానికి నిరంతరం మార్గదర్శకమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడవాలని ఎంవిఐ రాములు పిలుపునిచ్చారు. ప్రస్తుత యువత ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ సమాజానికి దేశానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి....




నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట సెప్టెంబర్ 2 (సీమ కిరణం న్యూస్) : ఏఎస్ పేట మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతిపిత దేశం కోసం చేసిన త్యాగాలు వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత యువత అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ మంచి సమాజానికి పాటుపడుతూ దేశానికి సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అజీజ్, వీఆర్వోలు కృష్ణ ప్రసాద్, రమణయ్య, రాఘవులు, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వనాథ్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పరిశుభ్రం.. ఆరోగ్యకరం!



నేటితరం మహిళలు నవ్యతకు పెద్దపీట వేస్తున్నారు. కాలి చెప్పులు మొదలుకొని.. కళ్ల కాటుక వరకూ అన్నీ ఆధునికంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆధునిక వస్తువులతో అనేక ప్రయోజనాలు పొందుతున్నా.. కొన్ని విషయాల్లో మాత్రం పాతకాలపు పద్ధతులనే పాటిస్తున్నారు. ముఖ్యంగా, నెలసరి సమయంలో ఉపయోగించే 'మెన్‌స్ట్రువల్ కప్' విషయంలో.. భారతీయ మహిళలు ఇప్పటికీ అపనమ్మకంతోనే ఉన్నారట. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) లక్నో.. ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్రమంలో ఆరోగ్యంతోపాటు పర్యావరణానికీ అనుకూలంగా ఉండే 'మెన్‌స్ట్రువల్ కప్' వాడకం పెంచేలా మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని గైనకాలజిస్టులు చెబుతున్నారు. పునర్వినియోగించే అవకాశమున్న ఈ సిలికాన్ కప్‌లను.. సాధారణ ప్యాడ్‌ల కన్నా ఎక్కువ సమయంపాటు ఉపయోగించొచ్చు.రోజూ ఆరు నుంచి ఎనిమిది గంటల వరకూ వాడుకోవచ్చు. రక్తస్రావం తక్కువగా ఉన్నట్లయితే.. 12 గంటల వరకూ మార్చుకున్నా ఫర్వాలేదని గైనకాలజిస్టులు అంటున్నారు. దీర్ఘకాలంలో వాడే సాధారణ ప్యాడ్‌లకన్నా.. ఇది ఎంతో చవకైనది కూడా. వీటిని తరచుగా మార్చాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా.. ప్యాడ్ వల్ల వచ్చే అలర్జీలు, ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. అయితే, ఈ 'మెన్‌స్ట్రువల్ కప్' మొదటిసారి ఉపయోగించేవారికి కాస్త అసౌకర్యంగా ఉంటుంది. వాటిని శుభ్రం చేయడం కూడా చిరాకుగా అనిపిస్తుంది. కానీ, ఇవి మహిళల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు ఎంతో ఉపయోగపడతాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. అయితే.. 'మెన్‌స్ట్రువల్ కప్' ఎంచుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మహిళలకు సరిపడే రకాలనే ఎంచుకోవాలి. వాటిని సురక్షితంగా అమర్చుకోవడం కూడా చాలా ముఖ్యమైన విషయం.

మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా





కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు 'గ్లోమెరులార్' వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే 'గ్లోమెరులార్స్' అంటారు. వాడుక భాషలో 'ఫిల్టర్స్' అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.. అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైన ప్పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సిండ్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది. సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో వ్యాధి తీవ్రతను చాలామంది అలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్.

1.2 ఎంజీ ఉండాలి. అలా కాకుండా

1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

2. మెంరబ్రేనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

3. ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

4. ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

5. అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.


6. ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

అందుబాటులోని చికిత్సలు..

వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. వ్యాధి రెండో దశకు చేరితే డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. వ్యాధి చివరి దశ లేదా మూడో దశకు చేరితే.. కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం. పరిస్థితి అంతవరకు రాకుండా జాగ్రత్త పడాలి.తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.. అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైన ప్పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సిండ్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.

నాడులు చెదరకుండా మెదడుకు అండాదండా



మెదడులో గడ్డ అనగానే ఉలికిపడతాం. ప్రాణభయంతో వణికిపోతాం. కానీ గడ్డ ఎలాంటిదైనా, ఎంత పరిమాణంలో ఉన్నా, ఏ రకమైనా%౫% దాన్నుంచి విముక్తి కలిగించి ప్రాణాలను తిరిగి నిలబెట్టే సురక్షితమైన, అంతిమ చికిత్స 'ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్' ఆపరేషన్. మెదడుకు సంబంధించిన గడ్డల విషయంలో ఈ సర్జరీ విధానాన్ని మించిన సమర్థమైన, ఫలవంతమైన, సురక్షితమైన చికిత్స ఇప్పటివరకు ఇంకొకటి లేదు.కిరణ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. 32 ఏండ్లు. ఆఫీసులో సహోద్యోగులతో మాట్లాడేటప్పుడు అతనికి ఉన్నట్టుండి నాలుక సహకరించడం మానేసింది. ఎందుకిలా జరుగుతుందని వైద్యులను కలిసి పరీక్షలు చేయిస్తే, మెదడులో క్యాన్సర్ గడ్డ మాటలకు సంబంధించిన నాడిని నొక్కేస్తున్నట్టు తేలింది. మెదడులో క్యాన్సర్ గడ్డ అనగానే కిరణ్ సర్జరీ గురించి ఎంతో భయపడిపోయాడు. మెదడుకు సర్జరీ అంటే ఏమైనా జరగవచ్చు. ఏమాత్రం పొరపాటు జరిగినా నాడులు దెబ్బతిని మాట పూర్తిగా పోవచ్చు. అంతకుమించిన నష్టం కూడా జరిగే ప్రమాదం ఉంది. అయితే తన భయాలన్నీ అర్థం లేనివని సర్జరీ తర్వాత కిరణ్‌కు అర్థమైంది. సర్జరీతో క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందడమే కాకుండా, మునుపటిలా ధారాళంగా మాట్లాడగలుగుతున్నాడు. మెదడులో గడ్డల చికిత్సలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ, న్యూరో నేవిగేషన్, న్యూరో మానిటరింగ్ పరికరాలు, సౌకర్యాలు, అనుభవజ్ఞులైన న్యూరో సర్జన్ డాక్టర్ల వల్లే ఇది సాధ్యపడింది. క్లిష్టమైన నాడీ విభాగానికి సంబంధించిన మెదడు సర్జరీలలో ఉపయోగించే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ టెక్నిక్‌ల గురించి, ఈ చికిత్స ఉపయోగాల గురించి తెలుసుకోవాలి.

మెదడులో గడ్డలు..

మెదడులో క్యాన్సర్ (మాలిగ్నెంట్) లేదా క్యాన్సర్ కాని (బినైన్) రెండు రకాల గడ్డలు తలెత్తుతూ ఉంటాయి. ఇవి ఏర్పడ్డ ప్రదేశాన్ని బట్టి అక్కడి నాడులతో సంబంధం ఉన్న అవయవాలు ప్రభావితమవుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు సర్జరీతో ఆ ప్రదేశంలో గడ్డను తొలగించాలి. ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానం అందుబాటులోకి రాకముందు మెదడులోని గడ్డలను తొలగించే సర్జరీ సమయంలో కేవలం కంటికి కనిపించినంత మేరకే గడ్డను తొలగించేవారు. ఆ సమయంలో అక్కడి నాడులు ఎంతమేరకు పనిచేస్తున్నాయి? వాటికి స్పందనలు ఉన్నాయా? అనే విషయాలను వైద్యులు తెలుసుకునే వీలు ఉండేది కాదు. దాంతో నాడికి నష్టం జరగకుండా గడ్డను తొలగించడం మీదే వైద్యులు దృష్టి పెట్టేవారు. ఆ జాగ్రత్తలో భాగంగా నాడికి నష్టం జరగకుండా ఉండటం కోసం తొలగించే వీలున్నా కొంత క్యాన్సర్ గడ్డను అలాగే వదిలేసి, కుట్లు వేసేవారు. అలా సర్జరీ ముగిసిన తర్వాత రేడియేషన్, కీమోథెరపీలతో క్యాన్సర్ నయం చేసేవారు. కానీ, పూర్తిగా తొలగించకుండా వదిలేసిన ఆ కొద్ది క్యాన్సర్ గడ్డ తర్వాతి కాలంలో పెరిగి సమస్యలు తెచ్చి పెడుతుంది. దీంతో రెండోసారి సర్జరీ అవసరం పడేది. అయినా కూడా పూర్తి ప్రయోజనం దక్కడం అనుమానమే.కాబట్టి, బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సమయంలో నాడులు దెబ్బతినకుండా ఉండాలంటే క్యాన్సర్ గడ్డ చుట్టూ ఉన్న నాడులకు ఏయే అవయవాలతో సంబంధం ఉందో, ఆ అవయవాలు స్పందిస్తున్నాయా లేదా అనేది గమనిస్తూ ఉండాలి. ఉదాహరణకు, కాలుకు సంబంధించిన నాడులకు స్పందనలు ప్రసారం చేసే మెదడులోని ఓ భాగంలో గడ్డ ఏర్పడింది అనుకుందాం. ఆ ప్రదేశంలో నాడి చుట్టూ పరుచుకుని ఉన్న ఆ గడ్డను తొలగిస్తున్నప్పుడు మెదడు నుంచి ఆ నాడికి సంకేతాలు అందుతున్నాయో, లేదో గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఇలాంటి వీలు ఉంటేనే వైద్యులు గడ్డను నూటికి నూరు శాతం తొలగించగలుగుతారు. ఇందుకు ఇంట్రా ఆపరేటివ్ సర్జరీలోని 'న్యూరో మానిటరింగ్' అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతుంది. అయితే, ఈ చికిత్సలో నాడులకు మెదడు నుంచి అందే స్పందనలను తెలుసుకోవాలంటే రోగిని మెలకువతో ఉంచి సర్జరీ చేయాలి. అందువల్ల మిగతా సర్జరీల్లో లాగ రోగికి జనరల్ అనస్థీషియా ఇవ్వడం సాధ్యపడదు. కాబట్టి నొప్పి తెలియకుండా, రోగిని మెలకువగా ఉంచే ప్రత్యేకమైన మత్తు ఇంజెక్షన్లు ఇస్తారు. ఇలాచేసే సర్జరీని అవేక్ సర్జరీ అంటారు.న్యూరో మానిటరింగ్ సాయంతో ఆపరేషన్ థియేటర్‌లో ఉండే టెక్నీషియన్లు%౫% సర్జరీ చేస్తున్నప్పుడు నాడుల స్పందనను గమనిస్తూ, ఏ చిన్న తేడా వచ్చినా వైద్యులను అప్రమత్తం చేస్తారు. దాంతో వైద్యులు నాడి దెబ్బతినకుండా ఎంతో జాగ్రత్తగా గడ్డను తొలగిస్తారు. నాడి దెబ్బతింటున్నది అని హెచ్చరికలు వస్తే, మరింత లోతుకు వెళ్లకుండా ఆగిపోతారు. మరీ ముఖ్యంగా ఇలాంటి గడ్డల కారణంగా నాడులు దెబ్బతిని ముఖాన్ని అందవిహీనంగా మార్చేసే పాక్షిక పక్షవాతానికి గురికాకుండా ఉండాలంటే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సనే ఆశ్రయించాలి. మిగిలిపోయిన గడ్డను కీమోథెరపీ, రేడియేషన్లతో కరిగించవచ్చు. ఇలా జాగ్రత్త పడటం వల్ల నాడి సురక్షితంగా ఉండి, ముఖం యథాతథంగా ఉంటుంది. దాంతో జీవన నాణ్యత పెరుగుతుంది. అదే సమయంలో క్యాన్సర్ నుంచి పూర్తి విముక్తి దక్కుతుంది.

గడ్డకు త్రీడి రూపం..

న్యూరో నేవిగేషన్ నేవిగేషన్ అంటే 'దారి చూపించడం'. మెదడు, దానిలో గడ్డ, అది పెరిగిన తీరు, మెదడులో అది చొచ్చుకువెళ్లిన దూరం, గడ్డవల్ల నాడుల మీద పడే ఒత్తిడి.. ఇవన్నీ కంటితో చూసి కనిపెట్టలేం! కానీ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సా విధానంలోని న్యూరో నేవిగేషన్ మెదడు, గడ్డ, నాడులు%౫% ఈ మూడిటిని మూడు కోణాల్లో స్పష్టంగా చూపిస్తుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాని రోజుల్లో వైద్యులు కేవలం తమ అనుభవాన్ని బట్టి గడ్డ పరిమాణాన్ని, ప్రదేశాన్ని అంచనా వేసి సర్జరీతో తొలగించేవారు. ఇలా చేయడం వల్ల నాడులు దెబ్బతినవచ్చు. గడ్డ ఎంతోకొంత మెదడులోనే మిగిలిపోవచ్చు. లేదంటే గడ్డను తొలగించే క్రమంలో నాడులకు నష్టం జరిగి పక్షవాతం కూడా రావచ్చు. కానీ, న్యూరో నేవిగేషన్‌తో నాడులకు ఏమాత్రం నష్టం జరగకుండా నేర్పుగా, సమూలంగా గడ్డను తొలగిస్తున్నారు.

సత్వర స్కానింగ్..

మెదడులో అవసరమైనంత మేరకు గడ్డ తొలగించి కుట్లు వేసిన తర్వాత, ఎంఆర్ఐ పరీక్షలో మరికొంత క్యాన్సర్ గడ్డ మిగిలిపోయిందని తేలితే? ఆ గడ్డను తొలగించడం కోసం మరొక సర్జరీ చేయడం శ్రమ, ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అలాగని ఆ గడ్డను వదిలేస్తే అది తిరిగి పెరిగిపోయి ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ఇలాంటి పొరపాట్లకు వీలు లేకుండా సర్జరీ చేస్తున్నప్పుడే, గడ్డను తొలగించి, తెరిచిన పుర్రెను మూయక ముందే ఎంఆర్ఐ స్కానింగ్ చేసే వెసులుబాటు ఈ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ సర్జరీలో ఉంది. దీంతో అక్కడికక్కడే, అప్పటికప్పుడే గడ్డను పూర్తిగా తొలగించిందీ లేనిదీ తెలుసుకోవచ్చు. ఎంఆర్ఐ ఫలితాన్నిబట్టి గడ్డ ఇంకా మిగిలి ఉంటే వైద్యులు దాన్నికూడా సమూలంగా తొలగించి సర్జరీ ముగిస్తారు. దీనివల్ల క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి కలుగుతుంది.

ముదరక ముందే చికిత్స

క్యాన్సర్ అయినా, కాకపోయినా మెదడులో తలెత్తిన గడ్డలను తొలగించక తప్పదు. అయితే గడ్డ పరిమాణం పెరిగేకొద్దీ సమస్యలూ, నష్టం ఎక్కువవుతూ ఉంటాయి. కాబట్టి గడ్డ చిన్నదిగా ఉన్నప్పుడే త్వరపడాలి. చిన్నగడ్డ అయితే నరాలు దెబ్బతినకుండా ఉంటాయి. సర్జరీ తర్వాత క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకునే అవకాశాలూ పెరుగుతాయి. క్యాన్సర్ తిరగబెట్టే పరిస్థితులూ తగ్గిపోతాయి. అలా కాకుండా గడ్డ పెద్దగా మారిన తర్వాత సర్జరీకి వెళ్తే ఎక్కువ నాడులకు నష్టం జరుగుతుంది. పైగా సర్జరీ తర్వాత కిమోథెరపీ, రేడియేషన్ అవసరం పెరుగుతుంది కూడా! ఇంకా క్యాన్సర్ తిరగబెట్టే ప్రమాదమూ ఎక్కువే.

సర్జరీతో ఉపయోగాలు

మెదడులో గడ్డలను సమూలంగా తొలగించడంతోపాటు, ఎలాంటి దుష్ప్రభావాలకూ తావులేకుండా రోగికి నాణ్యమైన, మెరుగైన జీవితాన్ని అందించే ఉన్నతమైన చికిత్స ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్. ఈ సర్జరీతో మెదడులో గడ్డలను నూటికి నూరు శాతం తొలగించవచ్చు. అదే సమయంలో నాడులతోపాటు వాటినుంచి అవయవాలకు అందే స్పందనలను గమనిస్తూ, వాటిని కాపాడుకోవచ్చు. క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందవచ్చు. సర్జరీ నుంచి కోలుకునే సమయాన్నీ తగ్గించుకోవచ్చు. ఇన్ని ఉపయోగాలు మెదడులో గడ్డలను తొలగించే మరే ఇతర చికిత్సలోనూ ఉండవు.


వెన్ను సమస్యలకు కూడా


పుట్టుకతో కొంతమంది పిల్లలకు వెన్ను తెరుచుకొని ఉంటుంది. మరికొందరికి వెన్నుపాము వంకరగా ఉంటుంది. తెరుచుకుని ఉన్న వెన్నును సర్జరీతో మూయడానికి కూడా ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ ఉత్తమ చికిత్సగా నిలుస్తుంది. ఇక వెన్నుపాము మధ్యలో ఉండే నాడుల సముదాయం దెబ్బతింటే అవయవాలు శాశ్వత పక్షవాతానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఈ నాడులకు మెదడు నుంచి స్పందనల ప్రసారాన్ని గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఈ వెసులుబాటు ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానంలోనే ఉంది. అలాగే వంకరగా ఉన్న వెన్నుపూసలను సరిచేసే (స్కోలియాసిస్), వెన్ను నిటారుగా మార్చడానికి కూడా ఈ విధానాన్ని ఆశ్రయించవచ్చు. వెన్నులోని నాడులు దెబ్బ తినకుండా సురక్షితంగా ఉండేలా జాగ్రత్తపడుతూ, వెన్నును సరిచేయడం ఈ విధానంతోనే సాధ్యం. అంతేకాకుండా, వెన్నుపాములో గడ్డలను తొలగించడానికి కూడా ఈ విధానమే శ్రేయస్కరం.


యశోదా ఆస్పత్రిలోనే..


ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ సదుపాయం దక్షిణ భారతదేశం మొత్తంలో ఒక్క సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలోనే అందు బాటులో ఉంది. ఈ పరికరాలను ఉపయోగించాలంటే శిక్షణ పొందిన మెరుగైన సాంకేతిక నిపుణులు అవసరం. ఇలాంటి ట్రెయిన్డ్ అనస్థీషియన్లు యశోదా ఆస్పత్రిలో పనిచేస్తున్నారు.


అయోధ్యకు వెళ్తే వీటిని చూడడం అస్సలు మిస్సవ్వొద్దు











యావత్ భారతదేశం దృష్టంతా అయోధ్య వైపే ఉన్నది. రామ మందిరం ప్రారంభోత్సవంతో పాటు రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కనుల పండువలా సాగింది. ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారమైంది. ఈ క్రమంలో భారతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆలయం రూపుదిద్దుకొని బాల రాముడు భక్తులకు సాక్షాత్కరించాడు. ఈ నేపథ్యంలో చాలా మంది రాముడి జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లాలని భావిస్తుంటారు. అయితే, కేవలం అయోధ్యలో రామ మందిరమే కాకుండా ఇంకా ఎన్నో ప్రసిద్ధి ఆలయాలు, ప్రదేశాలు సైతం ఉన్నాయి. ఎవరైనా అయోధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటే ఈ ప్రాంతాలను సైతం చూడడం అస్సలు మిస్సవ్వొద్దు. అక్కడ ఏయే చారిత్రక, పర్యాటక ప్రాంతాలున్నాయో ఓలుక్కేద్దాం..!

హనుమాన్ గర్హి

అయోధ్యలో మరో చారిత్రాత్మక ఆలయం ఉన్నది. అదే హనుమాన్‌గర్హి. ఇక్కడ గుహ కూడా ఉంటుంది. ఇందులోనే హనుమంతుడు నివసిస్తున్నాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. అందుకు అయోధ్యకు వెళ్లిన ప్రతి ఒక్కరూ హనుమాన్ గర్హిని సైతం తప్పక దర్శిస్తుంటారు. హనుమాన్ గర్హి ఆలయం నాలుగు వైపుల కోట ఆకారంలో ఉంటుంది. ప్రతి మూలలో వృత్తాకార ప్రాకారాలు కనిపిస్తాయి. ప్రధాన ఆలయానికి చేరుకోవడానికి 76 మెట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ హనుమంతుడు ఆరు అంగుళాల ఎత్తులో బాలుడి రూపంలో కనిపిస్తాడు. తల్లి అంజనీదేవి ఒడిలో ఉన్నట్లుగా ఉంటుంది. హనుమంతుడిచే రామనామం రాయబడిన వెండి తులసీహారం అలంకరించి ఉంటుంది. ఆలయ గోడలపై హనుమాన్ చాలీసా శ్లోకాలు కనిపిస్తాయి. ఆలయంలో ఓ స్తంభం ఉంటుంది. దాన్ని విజయం స్తంభంగా పిలుస్తుంటారు. అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించే భక్తులు ముందుగా హనుమాన్ గర్హిని దర్శించడం ఆనవాయితీ.

కనక్ భవన్

అయోధ్యలో రామాయణ కాలానికి చెందిన కనక్ భవన్ సైతం ఉంది. శ్రీరాముడు సీతాదేవిని వివాహమాడిన తర్వాత కైకేయి సీతాదేవికి కానుకగా ఇచ్చినట్లు స్థల పురాణం చెబుతున్నది. ఈ భవనం సీతారాముల అంతరంగిక భవనంగా ఉండేదని ప్రతీతి. అయోధ్యలో ఉన్న ఈ భవన్ అద్భుతమైన శిల్పకళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ భవనంలో సీతారాముల విగ్రహాలుంటాయి. తేత్రాయుగం నాటి ఈ భవనం శిథిలావస్థకు చేరితే ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు స్వయంగా నిర్మించాడని చరిత్ర చెబుతున్నది. మధ్యయుగ కాలంలో విక్రమాదిత్య చక్రవర్తి, ఆ తర్వాత ఓర్చా రాణి వృషభాను కున్వారి పునరుద్ధరించినట్లు స్థల పురాణం చెబుతున్నది. గర్భాలయంలో సీతాదేవితో కలిసి శ్రీరాముడు దర్శనమిస్తాడు.

సరయూ ఘాట్

అయోధ్యకు వెళ్లే వారి తప్పనిసరిగా సరయూ ఘాట్‌ను తప్పకుండా సందర్శించాల్సిందే. ప్రతి సంవత్సరం రామనవమి, దీపావళి, విజయదశమి వంటి పర్వదినాలలో వేలాది మంది ప్రజలు సరయూ నది ఒడ్డుకు వస్తుంటారు. ఈ నది గురించి పురాతన హిందూ గ్రంథాల్లోనూ ప్రస్తావించారు. శతాబ్దాలుగా యాత్రికులు, పర్యాటకులను ఆకర్షిస్తోంది. అయోధ్య పట్టణాన్ని ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నదిలోనే రామలక్ష్మణులు అవతారాలు చాలించారని భక్తుల విశ్వాసం. ఈ నదిని గోగ్రానది అని సైతం పిలుస్తుంటారు.

తులసీ భవన్..

రామచరితమానస్, హనుమాన్ చాలీసాను రచించిన గోస్వామి తులసీదాస్ జ్ఞాపకార్థం నిర్మించారు. తులసీ స్మారక్ భవన్‌లో అయోధ్య శోధ్ సంస్థాన్ (అయోధ్య పరిశోధన కేంద్రం)గా ఉంది. అయోధ్య నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాహిత్య సంప్రదాయాలను అధ్యయనం చేస్తుంది. అయోధ్యలో రామచరిత్ మానస్ రచయిత, సాధువు కవి గోస్వామి తులసీదాస్ జీకి అంకితం చేసిన స్మారక చిహ్నం కూడా కొలువై ఉంది. దీనినే తులసి స్మారక్ భవన్ అని పిలుస్తారు. ఇక్కడ ప్రార్థనలు, భక్తి సంగీతం, నాటకాలు, రాంలీలా, రామకాంత పారాయణ, తదితర కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. ఈ భవనంలో ఉన్న అయోధ్య రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో గోస్వామి తులసీదాస్ సాహిత్య రచనల పెద్ద భాండాగారం సైతం ఉన్నది.

నాగేశ్వరనాథ్ ఆలయం

అయోధ్య రామాలయం సందర్శించిన అనంతరం ఇక్కడే కొలువైన నాగేశ్వర్ నాథ్ ఆలయాన్ని సైతం తప్పకుండా దర్శించుకోవాలి. శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించించిన ఆ